

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం | 4 జులై 2025 | పేజీలు 8





## గాలివారిపాలెంలో వరుస దొంగతనాలు

### భయభ్రాంతులకు గురవుతున్న గ్రామస్తులు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బెల్లవారిపాలెం శివారు గాలివారిపాలెంలో ఇంట్లో ఎవ్వరూ లేరని నిర్ధారించుకున్న మీదటే దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన ఉప్పాల సతీష్ ఇంట్లో రాత్రి దొంగలుపడ్డారు. గ్రామస్తుల కథనం మేరకు గురువారం ఉదయం చుట్టుప్రక్కల వారు సతీష్ ఇంటి తలుపులు, ఇంట్లోని బీరువా పగులగొట్టినట్లు గుర్తించారు. వ్యవసాయ పనుల నిమిత్తం సతీష్ కుటుంబం గ్రామాంతరం వెళ్ళినట్లు గమనించిన దొంగలకు యధేచ్ఛగా దోచుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఇంట్లో ఏమేరకు నష్టం సంభవించిందీ కుటుంబీకులు వస్తేగాని తెలియదు. చుట్టుప్రక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఇదే గ్రామానికి చెందిన జంపని నాగేశ్వరరావు ఇంట్లో దొంగతనం జరిగి నగదు, బంగారం మాయమైంది. గ్రామంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



## లివర్ సమస్యను మొదటి దశలోనే గుర్తించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: లివర్ సమస్యను సకాలంలో వెంటనే గుర్తిస్తే మందులతో వ్యాధిని తగ్గించవచ్చునని వైద్యులు డాక్టర్ పివి రజనీ కాంత్,డాక్టర్ కవిత అన్నారు.గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో జననీ చారిటబుల్ ట్రస్ట్ ,చెన్నై గ్లెనిగల్స్ హాస్పిటల్ సహకారంతో లివర్ వ్యాధులు మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లివర్ మార్పిడి ఇప్పుడు అందుబాటులో ఉందన్నారు



.లివర్ సిర్రోసిస్ వస్తే రెండు, మూడు దశలలో లివర్ మార్పిడి చేసుకోవాలని తెలిపారు .సొంత బంధువులు అయితే సగభాగం లివర్ ఇచ్చి కాపాడుకోవచ్చునని చెప్పారు .జీవన మృతుడి(కెడావల్) నుంచి కూడా లివర్ సేకరించి లివర్ మార్పిడి చేసుకోవచ్చునని అన్నారు .కనిగిరి ప్రాంతానికి చెందిన రమణారెడ్డి, నారాయణరెడ్డి లివర్ మార్పిడి చేసుకుని ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేశారు .లివర్ దెబ్బ తినడానికి అధిక మద్యపానం, ఫ్యాటిలివర్, హెపటైటిస్ వైరస్ లు జన్యుపరమైన కారణాలు అవుతాయని పేర్కొన్నారు .వైద్య శిబిరంలో 92 మంది పాల్గొనగా వైద్యపరీక్షలు చేశారు.



## జిల్లాలో సమగ్ర ఆరోగ్య ప్రచారం ప్రారంభం

బాపట్ల , మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ జిల్లాలో సమగ్ర ఆరోగ్య ప్రచారం కరపత్రికను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సుఖ వ్యాధులు హెచ్ఐవి టీబీ హెపటైటిస్ బి , సి వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఉచిత పరీక్షలు కౌన్సిలింగ్ అవసరమైన చికిత్సకు మార్గ నిర్దేశం చేయడమని పేర్కొన్నారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ షేక్ ఎండి సాదిక్ మాట్లాడుతూ అధిక ప్రమాదంలోని వర్గాలు వెనుకబడిన సముదాయాలు నిర్వహం చబడు తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ బాషా, డిపిఓ ప్రేమ్ పావని, బాపట్ల ఐసిటిసి, పిపిటిసిటి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు: అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆధునిక జీవన శైలిలో శారీరక చురుకుదనం అనేది ప్రతి ఒక్కరికీ అవసరంగా మారిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని శ్రీ ఏ బి ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో వాకింగ్ ట్రాక్ ప్రక్కన రూ 35 లక్షల పురపాలక సంఘ నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ఊహించని వేగంతో మారుతున్న జీవన శైలి, పని ఒత్తిడి, మానసిక ఒత్తిడిల మధ్య ఆరోగ్యంపై ప్రజలు ఎక్కువగా శ్రద్ధ పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. కమర్షియల్ జిమ్‌లు అందరికీ అందుబాటులో ఉండకపోవడంతో, ప్రజలకు ఉచితంగా శారీరక వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పించేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. యువతతోపాటు వృద్ధులు, మహిళలు, పిల్లలు కూడా సులభంగా ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకింగ్‌కు వచ్చే ప్రజలు వీటిని వినియోగించుకోవడం ద్వారా తమ శారీరక స్థితిని మెరుగుపరచుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేందుకు దోహదపడతాయన్నారు. ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మున్సిపాలిటీలు, నగర పాలిక అమృత్ పథకం, స్మార్ట్ సిటీ మిషన్ పథకాల క్రింద పెద్ద పెద్ద పట్టణాలలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ప్రజల శారీరక ఆరోగ్యమే నిజమైన సంపద అన్న దానికి ఓపెన్ జిమ్‌లు నిదర్శనమవుతాయని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి డిఎస్పి శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల సమావేశం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో గల ఐసిడిఎస్ కార్యాలయంలో మార్కాపురం ఐసీడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలకు ప్రకాశంజిల్లా ఐసిడిఎస్ పిడి ఎస్.సువర్ణ, మార్కాపురం సిడిపిఓ పద్మావతి, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పిడి సువర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు, కిషోర బాలికల ఆరోగ్యం వారి అభివృద్ధికి తల్లి తండ్రుల తరువాత అంగన్వాడీ కార్యకర్తలే ప్రధానమని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట పాటలతో పాటు విద్యను అందిస్తూ మెరుగైన జీవితం అందించే బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలది అని, 1 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు శారీరక ధృఢత్వం మెరుగైన ఆరోగ్యం ఉండాలి అంటే పోషక ఆహారం ఎంతో ముఖ్యం అని అలాంటి ఆహారం అందించే బడి ఉందంటే కేవలం అంగన్వాడీ పాఠశాల అని అంగన్వాడీ పాఠశాల లో పోషక ఆహారం అందించే విధంగా ప్రభుత్వాలు పోషక ఆహారం అందిస్తున్నారని అన్నారు. ఐసిడిఎస్ అనేది భారతదేశంలో పిల్లలు, గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వం నిర్వహించే ఒక పథకం. దీని ముఖ్య ఉద్దేశం పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్యను అందించడం పిల్లలకు, బాలింతలకు అవసరమైన పోషకాహారాన్ని అందించడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను నియమించాలని వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాబోధనకు ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ గురువారం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడ సాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో పియఒసి ప్రతినిధులు, గ్రామస్తులు ఎంఇఓ జె.ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లు గతంలో ఉన్న ఉపాధ్యాయులు కొందరు ఇటీవల బదిలీకాగా కేవలం ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నట్లు విద్యార్థులకు విద్యా బోధన ఇబ్బందులు ఉన్నాయని తాత్కాలికంగా ఇతర పాఠశాలల నుండి డిప్యుటేషన్ మీద అవసరమైన ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అమడసాని బాలకేశవరెడ్డి, దొనపాటి మోహనరెడ్డి, చందలూరి కాశయ్య, పి.నారాయణరావు, పలువురు గ్రామస్థులు ఉన్నారు.

## జ్ఞాన సంపదకు తొలి గురువు వేదవ్యాసుడు



కర్లపాలెం, మేజర్ న్యూస్.జ్ఞాన సంపదకు తొలి గురువు వేదవ్యాసుడని ఆంధ్రప్రదేశ్ హిందు ఉపాధ్యాయ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫణి అజయ్ శర్మ అన్నారు.కర్లపాలెం సాయి నగర్ లో వ్యాస మహర్షి పురస్కారాల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ శర్మ మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా వ్యాసమహర్షి పురస్కారాల కార్యక్రమంను నిర్వహిస్తున్నామన్నారు. మహాభారతం ,భాగవతం, అష్టాదశ పురాణాలు రచించి వేద జ్ఞానాన్ని ఈ ధరిత్రిపై తన శిష్యులకు బోధించి జ్ఞాన సంపదను ప్రసాదించిన ఘనత వ్యాసమహర్షికే దక్కుతుందన్నారు.అటువంటి వ్యాసమహర్షి పేరు మీద ఆధునిక విద్యా బోధన చేస్తూ,ధర్మ కార్యాలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఈ నెల 13 న బాపట్ల విజయలక్ష్మీపురం రోటరీ క్లబ్ లో వ్యాస మహర్షి పురస్కారాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి నాయకులు ఎస్.రామచంద్, బి.వెంకటేశ్వర్లు, బి.రాజేష్,పి.సురేష్, జి.శివ శంకర్ ,వి.ప్రసాద్ ,ఎం.నాగరాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## షాపింగ్‌మాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలోని ఆర్ ఆర్ రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన నందిని షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రారంభించారు. వస్త్ర రంగానికి చీరాల ప్రాంతం ప్రసిద్ధమైనదని..ఇటువంటి ప్రాంతంలో నందిని షాపింగ్ మాల్ ద్వారా మరిన్ని వెరైటీ ఉత్పత్తులను అందుబాటులో ప్రజలకు అందుబాటులో ఉంచడం సంతోషకరమన్నారు. చిన్నమంబాగా పేరొందిన చీరాలకు అన్ని విధాల అభివృద్ధి చేస్తానని.. ముఖ్యంగా వస్త్ర వ్యాపారులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్ , జంజనం శ్రీనివాసరావు, మామిడాల రాముడు, పొత్తూరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి పూజలు చేసిన నామన

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రజలందరూ అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. పిట్టల వాని పాలెం మండలం చెందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగాలాముఖి అమ్మవారిని సతీ సమేతంగా దర్శనం చేసుకున్నారు. వారాహి అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు పాల్గొని ఆషాడమాసం సందర్భంగా సారె తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక హోమం పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ మత్తి అనురాధ భాస్కరరావు, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ దమ్మినవారిపాలెం సర్పంచ్ గుర్రపు శాల వెంకటేశ్వరమ్మ, జగ్గయ్య గుమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు పిడుగు విజయ మాధురి, యాజలి గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, ఉసా మాధవి, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# సీఎం చంద్రబాబు ప్రతి అడుగు, ప్రతి ఆలోచన ప్రజల కోసమే

**వైసీపీ పాలనలో దెబ్బతిన్న రాష్టాన్ని ఏడాదిలోనే గాడిన పెట్టాం**

**అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన**

**గత అయిదేళ్లలో జగన్ పాలనంతా ప్రజలను మోసగించడమే**

**'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, దామచర్ల సత్య**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన రాష్ట్ర ప్రజల కోసమేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమేనని 70 పదుల వయసులో కూడా 20 ఏళ్ల యువకుడిలా పని చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ దెబ్బతిని ఆర్థిక వ్యవస్థకి గండి పడిందని, ఆర్థిక గండిని పూడుస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ చంద్రబాబు కష్టపడి పని చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ మరోవైపు కంపెనీలను, నూతన పెట్టుబడులను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి జాతి తలరాతలు మార్చే పోలవరాన్ని నిర్మిస్తూ నవ శకానికి దారులు వేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన దీపం పథకం, తల్లికి వందనం, లాంటి పథకాలను ఇప్పటికే అమలు చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 80 శాతం చేశారని వచ్చే ఆగస్టు మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ రైతులకు అందించనున్నారు అని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం వినాశనం తప్ప ప్రజలకు పనికి వచ్చే ఒక పని చేయలేదన్నారు. జగన్ అంటే విధ్వంసం వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి సంక్షేమం అని మంత్రి స్వామి తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్తు సరఫరా ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి నియోజకవర్గానికి 10 వేల సూర్య ఘర్ యూనిట్లు మంజూరు - ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం రూ.2.60 లక్షల వ్యయం**

**ఏలూరు గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్ భూమిపూజలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**





మార్కాపురం, మేజర్‌న్యూస్: 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పరిధిలోని ఏలూరు గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు గురువారం మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోఓల్టేజ్ సమస్యలను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రజలతో పాటు రైతులకు, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. ఇందుకుగాను ప్రకాశం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత 6 కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాట్లు మంత్రి వివరించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలతో పాటు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. రూ.3.90 కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ తో చుట్టుపక్కల ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. గతంలోలాగా రైతులు అర్ధరాత్రి సమయాల్లోనూ, తెల్లవారుజామున పొలాలకు వెళ్లి విద్యుత్ వినియోగించేకునే అవసరం ఇకపై ఉండదని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు 70 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన ఆయన.., ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం మూడు స్తంభాలు, ఒక ట్రాన్స్ ఫార్మర్, కండక్టర్‌తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2.60 లక్షల ఖర్చు చేస్తుందని చెప్పారు.

**ప్రతి ఇంటా సూర్య ఘర్ కావాలి**

పునరుత్పాదక విద్యుత్ వినియోగంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్ర ప్రజలందరూ వినియోగించుకోవాలని గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 1కేడబ్ల్యు, 2కేడబ్ల్యు, 3కేడబ్ల్యు కెపాసిటీ కలిగిన సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కో కిలో వాట్ కు రూ.30 వేలు సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు.. సూర్య ఘర్ ద్వారా పూర్తి ఉచితంగా సోలరైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బీసీలకు అయితే కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.20,000 సబ్సిడీ అందిస్తుందని మంత్రి వివరించారు. సోలార్ వినియోగం పెరిగితే విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గి ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో పాట పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.



# 'హామీలు అమలు చేస్తున్నా బురద జల్లుతున్నారు'

**ఐదేళ్లలో జగన్ ఒక్క మంచి పని కూడా చేయలేదు**

**వెయ్యి పెన్షన్ పెంపు కోసం జగన్‌కు ఐదేళ్లు పట్టింది**

**సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోయినా బాధ్యత లేదు**

**అలాంటి జగన్‌కు రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుంది**

**సుపరిపాలన తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మేనిఫెస్టోలో పేర్కొన్న అనేక హామీలను అమలు చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సరే.. ప్రజా సంక్షేమం కోసం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇదిలాంటే మరోవైపు వైసీపీ నేతలు అబద్ధాలు, అసత్య ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మార్కాపురం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి సుపరిపాలనలో తొలి అడుగులో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఏలూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక భద్రతా పెన్షన్ ను వెయ్యి పెంచడానికే జగన్ కు ఐదేళ్లు పట్టిందని రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇంతకంటే నిదర్శనమేమి కావాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. రోడ్డుపై వెళ్తుంటే ఏదైనా ప్రమాదం జరిగితే... ఎవరైనా ఆగి బాధితులకు సహాయం చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం సొంత పార్టీ కార్యకర్త... తన కారు కింద పడి నలిగి పోయినా బాధ్యత లేకుండా క్షతగాత్రుడిని రోడ్డు పక్కన పడేసి, అతని మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు. అటువంటి జగన్మోహన్‌రెడ్డికి ఇక రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

**ఒకేఒక్క సంతకంతో...**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో

మిగతా 8లో

# శ్రీగిరిలో శాస్త్రోక్తంగా హనుమద్ యాగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామ భక్తి సామ్రాజ్య అధినేత సీతా శోక వినాశకుడు దుష్ట రాక్షసాంతకుడు, అభయ ప్రదాయకుడు, శ్రీగిరి క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు శ్రీగిరి శ్రీ వెంకటే శ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా గురువారం ఒంగోలు లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అర్చకులు వేదపండితులు హనుమత్ యాగం, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ లో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృ ష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## విజన్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ పై బాపట్ల నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. గ్లోరియా, తహసిల్దార్ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు: మంత్రి అనగాని

నగరం, మేజర్ న్యూస్ :మహిళలకు దీపం పథకంతోపాటు తల్లికి వందనం అమలు చేస్తున్నామని, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందజేస్తామని, ఆగస్టు 15 నాటికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోకి తెస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సజ్జావారిపాలెంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కుట్ర రాజకీయాలకు అడ్డాగా నిలిచిందని, జగన్‌రెడ్డి బ్యాచ్ పేదవాడి ప్రాణాలకు విలువలేకుండా చేశారని, ఇటీవల సింగయ్య మరణమే అందుకు నిదర్శనమన్నారు. సింగయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను ప్రజలకు వివరించారు. యువత, మహిళ, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించేలా కూటమి





ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సత్యప్రసాద్ గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఇంకా ఏమి కావాలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు చింతల సుబ్బారావు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మేకా శివరామకృష్ణ, నాయకులు ధరణికుమార్, ఎన్‌వికె ప్రసాద్, సాంబశివరావు, నన్నా జయరావు, గుడారంకయ్య, చంద్రబాబు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటికి ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఓటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 13,14 వార్డులలో గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ సీఎం నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంస్థ కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వార్డు ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అధికారులు చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్నా



రహదారులపై గుంతలు పూచే కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి ఖాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, 14వ వార్డు నర్రా వీరాంజనేయులు, 13వ వార్డు అధ్యక్షులు బోయిన సాంబయ్య, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి: ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ఉదయం గిద్దలూరు మండల నాయకులతో కలిసి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. తమ ఇళ్లకు వస్తున్న ఎమ్మెల్యేకి మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు.



ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ పెద్దయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు: అనగాని







రేపల్లె, మేజర్‌న్యూస్: స్వర్ణ ఆంధ్ర 2047 అనేది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి రూపకల్పన చేసిన దీర్ఘకాలిక విజన్ డాక్యుమెంట్ అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీ ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ ను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి100 సంవత్సరాలు పూర్తి చేసుకునే 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను, అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దటమే విజన్ 2047 ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు, విజన్ 2020 తో అద్భుతమైన ప్రగతిని అందించారని గుర్తు చేశారు. నేడు విజన్ 2047 రాష్ట్రంతో పాటు నియోజకవర్గాన్ని సైతం ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు, భావితరాల అభివృద్ధికి బాటలు వేసేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అందరి భాగస్వామ్యంతో లక్ష్యసాధనకు అవసరమైన ప్రత్యేకమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు, కృష్ణ పశ్చిమ డెంట ప్రాజెక్టు చైర్మన్ మురళీధర్ రావు, కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి అనగాని

నిజాంపట్నం, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం కూచినపూడి గ్రామంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సూపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి అనగాని వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా తీరిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారులపై గుంటలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 12 వేల కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్ను రద్దుచేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8. 50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి 13. 5 వేల



కోట్లు చెల్లించమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధర్ రావు, జడ్పిటిసి సభ్యులు, నర్రా సుబ్బయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు, కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓగిబోయిన వెంకట్ యాదవ్, రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు రాము కొలసాని, సాగునీటి సంఘాల అధ్యక్షుడు రాగం కళ్యాణ్, నిజాంపట్నం ఫైబర్ బోట్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, కళి పాలెం టిడిపి నాయకుడు దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్),నాయకులు నల్లపాటి ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కేశనఎల్లారయ్యా, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంతృప్తికర స్థాయిలో ప్రభుత్వ సేవలు: రాష్ట్ర కార్యదర్శి విజయానంద్





సూర్యా ప్రతినిధి బాపట్ల: ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన, సంతృప్తి స్థాయి పెరిగేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ సేవలు సంతృప్తికర స్థాయిలో ప్రజలకు అందాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి చెప్పారు. వీటిపై ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటి నుంచి చెత్తను తొలగించడం, గంజాయి మాదకద్రవ్యాల నిరోధం, డ్వాక్రా మహిళలకు జీవనోపాదులు కల్పించే అంశాలతో పాటు మహిళలపై వేధింపులు, దాడులు అరికట్టడం వంటి పలు అంశాలపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. విధుల పట్ల నిర్లిప్తంగా ఉండరాదని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనకు తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని నడిగడ్డ గ్రామంలో సుపరిపాలనకు తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ సుపరిపాలనలో భాగంగా ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయానిస్తుందని తెలిపారు. అనంతరం నడిగడ్డ గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు క్రమ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**ఏడాది పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం పరుగులు**

**రాబోయే రోజుల్లో ఒంగోలు రూపురేఖలను మారుస్తా**


**నగరంలోని ప్రతీ డివిజన్‌ను అభివృద్ధి చేస్తాం**

**అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు**

**3, 4 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా, రాబోయే రోజుల్లో అభివృద్ధిలో ఒంగోలు రూపు రేఖలను మారుస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. గురువారం ఒంగోలు నగరంలోని 3,4 డివిజన్‌లోని 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ డివిజన్‌లో పర్యటించడం జరిగినది. గత 5 ఏళ్లలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఏడాదిలోనే డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఏత్తున చేపట్టడం జరిగిందన్నారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లి వందనం ఇస్తున్నాం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం అన్ని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు త్వరలో మొదటి విడతలో అన్నధాత సుఖీభవ ఇవ్వడం జరుగుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు, క్లస్టర్ కన్వినర్, కో-కన్వినర్‌లు, డివిజన్ పరిశీలుకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వినర్లు, ప్రజలు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటను కలసిన దామచర్ల సత్య




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య గురువారం కలిశారు. ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు మాట్లాడారు. అదే విధంగా ఐటిసి అధికారులు రాజ్ దొరై, ప్రవీణ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి అనంతరం పలు విషయాలు మాట్లాడారు.

## మంత్రి గొట్టిపాటిని మర్యాదపూర్వకంగా కలసిన అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమా నికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, తానికొండ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# మెకానిక్ కార్మికులకు అండగా ఉంటా




**ఘనంగా మెకానిక్స్ డే వేడుకలు**

**ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మెకానిక్ కార్మికులకు తాను అండగా ఉంటానని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. ఒంగోలు టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో మెకానిక్స్ డేను ఘనంగా నిర్వహించారు. నగరంలోని మిని స్టేడియంలో ప్రారంభమైన ర్యాలీని ఎమ్మెల్యే దామచర్ల జెండా ఊపి ప్రారంభించారు. కార్మికుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బులెట్ నడిపి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. కూటమి పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారు. మెకానిక్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. మెకానిక్ సోదరులకు ఎలాంటి సమస్య ఉన్నా తమ వద్ద రావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

**పర్యటన ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు**

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**

మార్కాపురం, మేజర్‌న్యూస్: నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ మార్కాపురం పర్యటనకు సర్వం సిద్ధం అయ్యింది. జిల్లా అధికార యంత్రాంగం, జనసేన నేతలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు. మార్కాపురం ప్రాంతానికి జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.1290కోట్లతో చేపట్టనున్న త్రాగునీటి పథకం శంకుస్థాపన మహోత్సవానికి వస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మార్కాపురంనకు రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. మార్కాపురంలోని నరసింహాపురం గ్రామంలో జరిగే మీటింగ్ కు సంబంధించిన సభా వేదిక, కాన్వాయ్ రూట్, గ్రీన్ రూమ్, వీఐపీ ఎంట్రన్స్ మార్గం, పార్కింగ్ ప్రదేశాలు, చుట్టు ఉన్న ప్రాంతములను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మార్కాపురం సిఐ సుబ్బారావు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.







# మత్తుపై పోలీసులు ఉక్కుపాదం

- గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- ఒంగోలు రైల్వే స్టేషన్‌లో పోలీస్, ఈగిల్ టీం,ఆర్పీఎఫ్, జీఆర్‌పీలు విస్తృత తనిఖీలు
- మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు, రైళ్లలో, పరిసర ప్రాంతాల్లో పోలీసులు, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు, సిబ్బందితో కలిసి గురువారం ఎస్పీ ఆకస్మికంగా సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంటు కోల్లం ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి భోగిలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీసులు, ఈగిల్ టీం, రైల్వే పోలీసులు, మాదకద్రవ్యాలు గుర్తించే పోలీస్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ సెంటర్లు, బోగీలు, అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్‌ను అణువణువునా ముమ్మరంగా తనిఖీ చేశారు. ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పోలీసులు, ఈగిల్ టీం, జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసులు కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రకాశం జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తయారు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పోలీసులు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇకపై ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, పార్సెల్ సర్వీస్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. డ్రగ్స్‌పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 91211 02266కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈతనిఖీలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీని వాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి రాఘ వేంద్ర, మహిళా పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయకృష్ణ, ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, జిఆర్‌పి ఇన్స్పెక్టర్ మౌలా షరీఫ్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కొండయ్య, ఈగల్ టీం, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలను చేరుకోవాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని, ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు, స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు. అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు. అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరు లో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మండల ఈఇ లు, డి ఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## 5న రైతులకు సమావేశం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతులే వాటాదారులుగా రైతుల కోసమే పని చేసే రైతు ఉత్పత్తి దారుల కంపెనీలో చేరి వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు పొందాలని ఎఫ్ టి ఓ ఆర్గనైజర్ ఇక్కుర్తి లక్ష్మీ నరసింహ అన్నారు. కర్లపాలెం మండలం యాజలి రైతు ఉత్పత్తి దారుల కంపెనీలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు రైతు ఉత్పత్తి దారుల సంస్థ గిట్టుబాటు ధరను కల్పిస్తుందన్నారు.రైతులకు అందుబాటు ధరలతో ఎరువులు, పురుగు మందులు ఉంటాయన్నారు.తుపాను,వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సంస్థ భీమా సదుపాయంను కల్పిస్తుందన్నారు. ఈ వివరాలు తెలిపేందుకు జులై 5 న సాయంత్రం 4 గంటలకు జరిగే రైతుల సమావేశంకు రైతులందరు రావాలని లక్ష్మీ నరసింహ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లేమక్, మల్లారెడ్డి,షకీనా,రాజేష్ ,గోపిరెడ్డి ,వంశీ పాల్గొన్నారు.



## సుపరిపాలనతో పేదరిక నిర్మూలన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని యం.వి రాజుపాలెం 127 బూత్ లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా పెన్షన్లు పెంపు, తల్లికి వందనం, దీపం పథకం కింద సంవత్సరానికి ముడు గ్యాస్ సిలిండర్ల వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని త్వరలో అమలు కాబోతున్న పథకాల గురించి టిడిపి నాయకులు పిట్ల వసంత్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు పులుగు అగ్గి రాంబాబు రెడ్డి (అగ్గి రాముడు), అట్ల బాలశంకరరెడ్డి తదితరులు గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు.



## రైతులు పంటల భీమా చేసుకోవాలి: ఏఓ రాధా

దర్శి, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద ఖరీఫ్ 2025లో పంటలు సాగు చేస్తున్న రైతు సోదరులందరూ తమ పంటలకు పంటల భీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రాధ కోరారు. ప్రకాశం జిల్లాలో వరి ని గ్రామ యూనిట్ గానుబీ కంది, సజ్జ, ఎండు మిరప ను మండల యూనిట్ గాను మినుము, నువ్వులు పంటలను జిల్లా యూనిట్ గాను ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. పత్తి పంటను వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం క్రింద ప్రకటించారని చెప్పారు. రైతులు తమ ఆధార్, పొలం పాసు పుస్తకం లేదా కౌలుదారు కార్డు, పంట సాగు ధృవీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం జెరాక్సులతో దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా పంటల భీమా చెల్లించుకోవచ్చని తెలియజేశారు. పత్తి పంటకు జూలై 15, వరి పంటకు ఆగస్టు 15, మిగిలిన పంటలకు జూలై 31 వ తేదీ ఆఖరి తేదీలుగా ప్రకటించారని తెలియజేశారు. తమ్ముళ్ళమూరు మండల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఓ రాధ కోరారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

దర్శి, మేజర్‌న్యూస్: పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని పాతకమూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.చంద్రమోహన్ కోరారు. పాఠశాల పూర్వ విద్యార్థి వెంకట్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు అదేవిధంగా పాఠశాలలను క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బ్రహ్మారెడ్డి పిడి సోము అంజిరెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై సిట్ వేసి సమగ్ర విచారణ చేపట్టాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సుందరయ్య భవనంలో గురువారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శి పిసి కేశవ రావు మాట్లాడుతూ కనిగిరిలో రోజు రోజుకు భూకబ్జాలు, అక్రమాలు పెరిగిపోతున్నాయన్నారు. భూ కబ్జాలు, భూ అక్రమణాలతోపాటు నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు సృష్టించి రియల్ మాఫియాను రియల్ వ్యాపారులు కొనసాగిస్తున్నారన్నారు. శంకవరం పరిధిలోగల 15 కోట్ల భూమిని అక్రమంగా కాజేసేందుకు పన్నాగం పన్ని కటకటాల పాలైన ఘటన వెలుగు చూసిందన్నారు. ఇందులో ఏడుగురిని ఈపాటికి పోలీసులు అరెస్టు చేశారని మరో ఏడుగురిని అరెస్టు చేయాల్సి ఉందని అన్నారు. తక్షణమే ఆ ఏడుగురిని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. భూ అక్రమణలపై సిట్ వేసి సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని ఏడాదికాలంగా కలెక్టర్, ఆర్డిఓలకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఆ దిశగా విచారణ జరగడం లేదన్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ చూపి సిట్ ఏర్పాటుచేసి వాస్తవమైన అక్రమార్కులను జైలుకు పంపాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఎస్కే బషీర, శాంత కుమారి, నరేంద్ర, ఏడుకొండలు తరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మండల పరిషత్ సమావేశం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మొక్కుబడిగా సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని సమాచారం అందింది. చివరి క్షణంలో ఒంగోలుకు రాష్ట్ర మంత్రి రావడంతో సమావేశానికి హాజరు కాలేకపోయినట్లు తెలిసింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలో జరిగిన అభివృద్ధి మార్పు గురించి వివరించారు. తొలుత నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారి, వ్యవసాయ అధికారి, మండల తాసిల్దార్‌లను సభకు పరిచయం చేశారు. వివిధ శాఖలపై చర్చ తీవ్రస్థాయిలో జరిగింది. అధికారులు ఎంపీటీసీల మధ్య వాగ్వివాదం జరిగింది. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పాలక ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందర్నీ భాగస్వాములు చేస్తేనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మత్స్యశాఖ కు సంబంధించిన అధికారుల సమాధానాలు ఎంపీటీసీలకు నచ్చకపోవడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి సైకం శారద, తాసిల్దార్ కే శాంతి, ఎంపీడీవో శ్రీకృష్ణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలను ఉపయోగించుకుందాం



కర్లపాలెం, మేజర్ న్యూస్.రెడ్ క్రాస్ ని బలపరుద్దాం దాని సేవలను ఆపదలో ఉన్న ప్రజలకు అందిద్దాం అని కర్లపాలెం తాసిల్దార్ షాకీర్ పాషా అన్నారు. కర్లపాలెం లో నూతనంగా తాసిల్దార్ గా పదవిని చేపట్టిన సందర్భంగా కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ మర్యాదపూర్వకంగా కలిసి మండల రెడ్ క్రాస్ సేవలను పోలీసు రావు వివరించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు రెడ్ క్రాస్ కృషి అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, పి. ధనుంజయరావు, ఏకశిరి నరసింహారావు బి రాజేష్ పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలసిన భూగర్భ జలశాఖ అధికారి

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా భూగర్భ జలాల శాఖ సహాయ సంచాలకులుగా జి సురేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఇప్పటివరకు ఆస్థానంలో సహాయ సంచాలకులుగా పనిచేసిన కె రామ బాలాజీ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. గుంటూరు జిల్లా నుంచి పదోన్నతితో బదిలీపై వచ్చిన సురేష్ కు అధికారులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## భావి జీవితం సుఖవంతంగా ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజలు, అధికారులతో మమేకమై ప్రజలకు మంచి సేవలు అందించిన రిటైడ్ తహశీల్దార్ సుందరమ్మ బావి జీవితం సుఖమయంగా ఉండాలని ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పదవి విరమణ పొందిన తహశీల్దార్ సుందరమ్మ కు అధికారులు, ప్రజలు,డీలర్లు పలువురు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్ డి ఓ గ్లోరియా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం, బాపట్ల ,పిట్టలవానిపాలెం తహశీల్దర్లు పాషా,సలేమా, డి.వెంకటేశ్వరావు, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, రిటైడ్ తహశీల్దార్ నాగ శంకరయ్య,ప్రసాద్ ,మల్లిఖార్జున రావు,ఆర్ డి ఓ ఆఫీస్ ఏ ఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## నేడు వారాహి అమ్మవారికి పూజలు

దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్డు పోలేరమ్మ తల్లి దేవస్థానంనందు శుక్రవారం వారాహి అమ్మవారి పూజా కార్యక్రమం జరుగుతుందని పోలేరమ్మ తల్లి దేవస్థానం అర్చకురాలు పరంకుశం హేమలత, దేవస్థానం చైర్మన్ కర్ణ రమణారెడ్డి గురువారం సంయుక్తంగా విలేకరులకు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం నందు పుణ్యాహ వాచన విగ్నేశ్వర పూజ వారాహి అమ్మవారి అభిషేకం శ్రీ చక్ర కుంకుమ పూజ జరుగుతుందని, అనంతరం వారాహి అమ్మవారి హెూమం నిర్వహించబడుతుందని తెలిపారు. వారాహి పూజ కార్యక్రమంలో పాల్గొనువారు 9014111123, 9381649930, 8639524116 ఈ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుపగలరని కోరారు. భక్తులు ఈ వారాహి పూజ కార్యక్రమాలకు విచ్చేసి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 4 జులై 2025



# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే పాపారావు





దర్శి, మేజర్‌న్యూస్: సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అవి ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయో తెలుసుకు నేందుకే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు దరిశి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శి పట్టణంలోని శివరాజ్ నగర్ లో 13వ వార్డులో గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు దర్శి పట్టణంలోని శివరాజ్ నగర్ 13వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు ఈ నెలలోనే రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న యాదగిరి వాసు, నారపుశెట్టి మధు, జూపల్లి కోటేశ్వరరావు, బత్తుల శ్రీనాథ్, రామగిరి, పుప్పాల సురేష్, నారపుశెట్టి శ్రీను, శోభారాణి, సంఘ తిరుపతిరావు, అంకయ్య, అనూష, గుర్రం ప్రసాదు, వెలుగొండ రెడ్డి, ఆకుమల్ల కోటయ్య, బత్తుల నారాయణ, సార్‌రెడ్డి గంగిరెడ్డి, ఆదిలక్ష్మి, చెన్నైచెట్టి ప్రసాదు, టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్**



చీమకుర్తి, మేజర్‌న్యూస్:ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మండల సదస్సు పంగులూరి కృష్ణయ్య భవనంలో బొడ్డు ఓబులేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్‌వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.లక్ష్మీ నారాయణ, జి.అప్పల నాయుడు, కనకరాజు, శ్రీను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, బి.ఏడుకొండలు, గోవింద్, వెంకటేశ్వర్లు, విజయ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె. కోటేశ్వరరావు కార్మికులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలిపించారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతంలో ఆయన కూలీలతో మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం, వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ పథకం చట్టం వచ్చిందని తెలిపారు. ఇలాంటి చట్టానికి మరింత నిధులు పెంచి పట్టణాలకు కూడా విస్తరింప చేయాలని కోరారు. ఏడాదికి రెండు లక్షల కోట్లు ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో కేటాయించాలని ఆర్థిక వ్యవస్థలో చెబుతున్న మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ కార్మిక సంఘం టంగుటూరు మండల నాయకులు వి.మోజెస్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని, కనీస వేతనం 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నాట్స్ మహాసభల క్రీడాపోటీల్లో మండల వాసులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నాట్స్ అధ్యక్షుడు పాములపాటి మదన్ ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) మహాసభల సందర్భంగా అమెరికాలోని ఫ్లోరిడాలో జరుగుతున్న క్రికెట్ క్రీడా పోటీల సందర్భంగా మండలంలోని అంబవరం గ్రామానికి చెంది అమెరికాలో ఉంటున్న ఎన్ఆర్ఐ ముప్పాళ్ల చంద్రశేఖర వర్మ కుటుంబ సభ్యులు పాల్గొని క్రికెట్ తిలకించారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన సినీ హీరో వెంకటేష్ క్రికెట్ టీమ్ మ్యాచ్ తిలకించి పలువురు సినీ ప్రముఖులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎన్ఆర్ఐలు పలువురు పాల్గొన్నారు.

## మొండి బకాయిలను రికవరీ చేయించాలి: డిపిఎం




జరుగుమల్లి మేజర్‌న్యూస్: స్వయం సహాయక సభ్యులు శ్రీనిధి రుణాలు ఈ మండలంలో కోటి 9లక్షల రూపాయలు ఉండి బకాయిలు ఉన్నట్టు గుర్తించినట్టు డీపీఎం ఉమా మహేశ్వరరావు వెల్లడించారు. గురువారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక మహిళా సమైక్య కార్యక్రమంపై సమీక్ష సమావేశం వెలుగు ఏపిఎం డి.జయరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశ ముఖ్యఉద్దేశం ఈ మండలంలో పెండింగ్‌లో ఉన్న శ్రీనిధి రుణాలు ఇంకా రికవరీ చెల్లించకపోవడం గల కారణాలు ఏమిటో ఎప్పటి లోపు పూర్తి చేస్తారో మీ వల్ల అయిదా అవ్వదా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అంటూ వివో ఏ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీ లోపు ఎస్పీవి గ్రామ సంఘాల నుంచి వివో ఎస్ రాతపూర్వకంగా ఒప్పంద పత్రం 15వ తేదీ లోపు కోటి 9 లక్షల రూపాయలు తిరి గింది. రుణాలను చెల్లిస్తున్నట్టు ఒప్పందం పత్రం వివో ఎస్ ద్వారా రాసి ఇచ్చినట్టు వెలుగు ఏపిఎం తెలిపారు ఈ సమావేశంలో శ్రీనిధి మేనేజర్ పద్మావతి వెలుగు సీసీలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

**చీమకుర్తి ఎక్సైజ్ సిఐ ఎం.సుకన్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: డ్రగ్స్ మరియు గంజాయి మత్తులో జీవితాలను పాడు చేసుకోవద్దని చీమకుర్తి ఎక్సైజ్ సిఐ ఎం.సుకన్య హితవు పలికారు. ఈ సందర్భంగా ఆమె విలేకరితో మాట్లాడారు.

**ప్రశ్న: ప్రస్తుత ప్రభుత్వం మాదక ద్రవ్యాలపై చర్యలు తీసుకుంటుంది కదా.. మీ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?**

సిఐ: మాదక ద్రవ్యాలపై చీమకుర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అని గ్రామంలో యందు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలు గురించి అవగాహన కల్పిస్తున్నాం.

**ప్రశ్న: చీమకుర్తి పారిశ్రామిక ప్రాంతం కదా.. ఇక్కడ రకరకాల భాషల కార్మికులు ఉన్నారు. మీరు మత్తుపదార్థాలు వాడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?**

సిఐ: చీమకుర్తి మండలంలోని చీమకుర్తి పట్టణం, మర్రిచెట్లపాలెం, బూదవాడ, ఎల్లయ్య నగర్ గ్రామంలో వున్నా గ్రనైట్ ఫ్యాక్టరీ యందు పనిచేయు కార్మికులకు గ్రనైట్ యజమాని తో మాట్లాడి కార్మికులకు అందరికి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలు గురించి అవగాహన కల్పిస్తున్నాం.

**ప్రశ్న: గతంలో చీమకుర్తిలో కొన్ని వాడలలో గంజాయి అమ్మకాలు ఉండేవి ఇప్పుడు వాటిని అరికట్టారా...?**

సిఐ: గతంలో చీమకుర్తి లో గంజాయి అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి, వారిని కోర్టు ద్వారా రేమండ్ చేయడం జరిగింది మరియు వారిని బైండ్ ఓవర్ చేయడం వంటివి చేయడం వల్లన, ప్రస్తుతం చీమకుర్తి లో గంజాయి అమ్మకాలు లేకుండా చేస్తున్నాం.

**ప్రశ్న:- మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టడానికి మీ దగ్గర తగిన సిబ్బంది ఉందా...?**

సిఐ: మాదక ద్రవ్యాల అరికట్టడానికి చీమకుర్తి ఎక్సైజ్ సిబ్బంది మరియు పోలీస్ వారి వున్నారు.

**ప్రశ్న: మీ పరిధిలో యాంటీ డ్రగ్స్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు?**

సిఐ: మాదకద్రవ్యాల అరికట్టడానికి చీమకుర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, ఇఎస్‌టిఎఫ్, ఒంగోలు మరియు ఎన్ఫోర్స్మెంట్ వింగ్, ఒంగోలు వంటివి వున్నాయి.

**ప్రశ్న: గంజాయి లాంటి మాదకద్రవ్యాల వాడకంపై యువతకు మీరు ఇచ్చే సందేశం..?**

సిఐ: ఒకప్పుడు పెద్ద పెద్ద సిటీల్లో డ్రగ్స్ కి బానిసలు అయ్యేవారు, కానీ ఈ రోజుల్లో చిన్న చిన్న గ్రామాలలో కూడా ఈ డ్రగ్స్ కి అలవాటు పడి అది వ్యసనముగా మార్చుకొని డ్రగ్స్ కి బానిసరిగా మారుతున్నారు. అలాంటి వారికి నేను చెప్పేది ఏమిటంటే డ్రగ్స్ వలన అతి చిన్న వయసులోనే వృద్ధులుగా సిఎఫ్ కనిపించడం, క్యాన్సర్ రావడం, టీబీ, కిడ్నీ వంటి వ్యాధుల బారినపడి జీవితాంతం బాధపడుతూ జీవించవలసి వస్తుందని తెలిపారు. ఈ డ్రగ్స్, గంజాయి మత్తులో పడి జీవితాలను పాడుచేసుకోవద్దని, మా సర్కిల్ పరిధిలో ఎవరైనా గజాలు, డ్రగ్స్‌కు బానిసలైనట్లాయితే మా దృష్టి కి తీసుకొని వస్తే" డి"అడిక్షన్ సెంటర్‌లో చేర్పించి తగిన వైద్యం అందిస్తామని తెలిపారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుందూరులోని జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులతో పాటు గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉప్పుగుందూరు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు కనగాల రామకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమవంతు సహకారం ఉంటుందన్నారు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. దాతల సహకారాన్ని వమ్ముచేయకుండా విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు కార్యకర్తలు కాట్రగడ్డ చంద్రబాబు, పావులూరి రామారావు, బెల్లం సుబ్బారావు, గుమ్మడి సతీష్ ,నాతాని శ్రీనివాసరావు, గుమ్మడి చిన్న, గోగినేని హరిబాబు, శేషగిరి, సామాజిక సేవా కార్యకర్త టి.శామ్యూల్, పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

## 'హామీలు అమలు చేస్తున్నా బురద జల్లుతున్నారు'

సంక్షేమానికి నూతన అధ్యాయం మొదలయ్యిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఒకే ఒక సంతకం పెట్టి... రూ.3 వేల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచారని తెలిపారు. దివ్యాంగులకు రూ.10 వేలు, శాశ్వతంగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15 వేలు అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల పెన్షనర్ల కోసం ఏడాదికి రూ.34 వేలు కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. అదే విధంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో వారి బంగారు భవిష్యత్ కోసం తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గొట్టిపాటి వివరించారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా లోకేష్ పాదయాత్ర సందర్భంగా యువతకు ఇచ్చిన మాట కోసం త్వరలోనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు... రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.14 వేలు కలిపి అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా..., సంక్షేమ పథకాలు అమలవుతున్నా... వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని... ప్రజలు కూడా వీటిని గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా మార్కాపురం మున్సిపాలిటీకి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరపున కేటాయించిన రెండు చెత్త తరలించే ట్రాక్టర్లను మంత్రి ప్రారంభించారు.







# నేడు పశ్చిమానికి పవన్‌కళ్యాణ్

**డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ప్రకాశం జిల్లాకు రాక**

**మార్కాపురం పవన్ కళ్యాణ్ పర్యటనకు సర్వం సిద్ధం**

**రూ.1290 కోట్లతో అమృతధార ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**హెలీప్యాడ్, సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, జనసేన నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిప్యూటి సిఎం హోదాలో తొలి సారి నేడు ప్రకాశం జిల్లాకు కొణిదెల పవన్‌కళ్యాణ్ రానున్నారు. మార్కాపురంలో రూ.1290 కోట్లతో అమృతధార ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు జనసేన జిల్లా నేతలు పనుల్లో నిమగ్నమయ్యారు. హెలీప్యాడ్, సభాస్థలి ప్రాంతాల్లో భద్రత పటిష్టం చేశారు. ఉదయం 11 గంటలకు హెలిక్యాప్టర్ ద్వారా మార్కాపురం పట్టణానిక చేరుకుంటారు. అక్కడ నుండి 11.25కి సభా స్థలికి చేరుకొని బహిరంగ సభలో పాల్గొంటారు. 1.30 గంటలకు తిరుగు ప్రయాణం అవుతారు.

### పర్యటనకు సర్వం సిద్ధం

జల్‌జీవన్ మిషన్ పథకం శంకుస్థాపన మహోత్సవానికి నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురంనకు విచ్చేస్తున్న నేపథ్యంలో చేపడుతున్న సభా వేదిక ఏర్పాట్లను, హెలీప్యాడ్ ఏర్పాట్లును జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఏపీ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్‌లతో కలసి గురువారం పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా అధికారులతో సమావేశమై ముందస్తు ఏర్పాట్లుపై శాఖల వారీగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ వెంట వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్క ఓటరు ఓటు కలిగి ఉండాలి: ఆర్డీవో లక్ష్మిప్రసన్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆర్డీవో ఆఫీస్ నందు ఒంగోలు నియోజక వర్గంకు సంబందించిన పొలిటికల్ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో అన్ని పొలిటికల్ పార్టీల సభ్యులు సమక్షంలో ఈ సమావేశం జరిగింది. ఆర్డీవో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం భారతదేశం ఏ పౌరుడికైనా ఒక చోట ఒక ఓటు మాత్రమే ఉండాలని ఎన్నికల నిబంధనలు ఏర్పాటు చెయ్యటం జరిగింది. కానీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది రెండు, మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారు ఇట్లా ఉండటం ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధం ఇట్లా రెండు, మూడు చోట్ల ఓట్లు కలిగిన వారు ఒక చోట మాత్రమే ఓటు ఉండేలా చూసుకోవాలని లేని యెడల ఆధార్ అనుసంధానంతో తొలిగింపబడతాయని తెలిపారు, కనుక రెండు ఓట్లు కలిగిఉన్న వారు తాము ఎక్కడ నివాసం ఉండే చోట తమ ఓటును కలిగి ఉండేలా చూసుకోవాలని కోరారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకొని వారు వెంటనే ప్రతి ఒక్కరు ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకో వాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తహసీల్దార్ మధుసూదన్, ఒంగోలు మునిసిపల్ ఎసిపి సుధాకర రావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, ఒంగోలు, పొలిటికల్ పార్టీ సభ్యులు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైసీపీ ఎలక్షన్ సెల్ రిప్రజెంటేటివ్, టీడీపీ స్వరూప్, కాంగ్రెస్ రసూల్, బీజేపీ, గుర్రం సత్యం, అధికారులు ఒంగోలు డిటి సలోమి, దేవరాజు పాల్గొన్నారు.



## రామచంద్రయాదవ్‌కు ధన్యవాదాలు: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామానికి చెందిన 39 మంది రైతులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసుపై భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ హైకోర్టు నందు న్యాయ పోరాటం చేస్తున్న సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు రామచంద్ర యాదవ్‌కు గురువారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. భూములను రక్షించుకోవాలనే ఆలోచనతో ఉద్యమం చేపడితే ప్రభుత్వము పోలీసు వారిని అడ్డుపెట్టుకొని రైతులపై కేసు నమోదు చేయటాన్ని రామచంద్ర యాద వ్ తీవ్ర అన్యాయంగా భావించి హైకోర్టు నందు న్యాయ పోరాటం చేస్తున్నరని, ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రైతులకు న్యాయం జరిగే వరకూ ప్రజల పక్షాన నిలబ డతారని ప్రకటించినందుకు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసు కొని ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమం చేపడతా మని ఆయన తెలిపారు.



## 1500 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం లోని బుద్దాం, యాజలి గ్రామాలలోని మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంను తెనాలి డిడి డాక్టర్ పద్మావతి ప్రారంభించారు. ఈ శిబిరం లో డాక్టర్ తహ అన్సారీ పాల్గొని 1500 గొర్రెలు, మేకలకు నట్టల మందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ రాజేష్ ,పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభలతో గ్రామం అభివృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్తనందాయపాలెం గ్రామం లో గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్పరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకురావటం సంతోష దాయకమని తెలియ జేశారు. గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రజలు గళం విప్పి గ్రామ సభల దృష్టికి తీసుకువస్తే ఆయా సమస్యలపై సమిష్టిగా చర్చించుకొని నిర్ణయాలు తీసుకొని గ్రామాలను అభివృద్ధి పరచుకోవచ్చుని సూచించారు. వీధి లైట్లు కొన్ని గాలి ,వాన వలన పని చేయని విషయాన్ని ప్రజలు గ్రామ సభలో తెలియ జేయగా, వర్షం వలన కొంత జాప్యం అయిన మాట వాస్తవం అని అతి త్వరలో పాడైపోయిన వీధి లైట్లు సరిచేయిస్తామని సర్పంచ్ , పంచా యతీ సెక్రటరీ మురళి రెడ్డి లు తెలియ జేశారు. గ్రామంలో ఎస్సీ కాలనికి వెళ్ళే రోడ్డు అధ్వా నంగా ఉన్న పరిస్థితిని గ్రామంలో పిల్లల చదు వులకు,అంగన్వాడీ నిర్వహణకు పాఠశాల భవ నాలు లేకపోవటం పదేపదే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం లేక పోవటంతో ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు దృష్టికి తీసుకు వెళ్ళాలని గ్రామ సభలో నిర్ణయించా మ న్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అట్ల మురళి రెడ్డి, మాజీ సర్పంచ్ రావి రాంబాబు రెడ్డి, సచివాల యం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీపై దళిత బహుజన పార్టీ నిరసన



చీరాల రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చీరాల తహశీల్దార్ కార్యాల యం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆధ్వర్యంలో పెరిగిన విద్యుత్ చార్జీలు, స్కూల్ ఫీజులు తగ్గించాలంటూ నిరసన ప్రదర్శన నిర్వహి ంచారు. గత ప్రభుత్వంలో పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. ఇవి చాలవన్నట్లు ట్రూ అప్ చార్జీలు కూడా జత చేశారు. సామాన్యులు పెరిగిన విద్యుత్ చార్జీలు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు. అనంతరం డిటికి వినతి పత్రం అందజేశారు.



## బైకు, లారీ ఢీకొని ఒకరు మృతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుడు పల్లె గ్రామానికి చెందిన కాయకాకుల గాలయ్య కుమారుడు కాయకాకుల రాము(35) అను నతను మార్కాపురం నుండి త్రిపురాంతకం మేజర్ జాతీయ రహదారిపై. నరసరావుపేట వైపు వెళ్తుండగా త్రిపురాంతకం మండలం రాజుపాలెం వద్ద మోటార్ సైకిల్



స్తును ఫోర్ వీల్ మినీ లారీ ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ లిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజ్ తన సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన రాము మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం తరలించి పంచనామా చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రిపురాంతకం పోలీసులు తెలిపారు.

## ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరగాలి



భట్టిప్రోలు(వేమూరు) మేజర్‌న్యూస్: మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరగాలని అతిక్రమించిన షాపులపై కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే హేమంత్ నాగరాజు తెలియజేశారు. గురువారం వేమూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికా రులకు పలు సూచనలు అందజేశారు. మ ద్యం దుకాణాలు సమయపాలన పాటిం చాలని అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకే మద్యం విగ్రహాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. నిబంధనలో అతిక్రమించిన షాపులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు.ఈ సంద ర్భంగా రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఆయనతో పాటు ఎక్సైజ్ సీఐ రవి, ఎస్సై శ్రీరామ్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



## డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ దార్ల సందీప్‌కుమార్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం పంచాయతీలో డెంగ్యూ మరియు మలేరియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ప్రజా వైద్యశాల డాక్టర్ బార్ల సందీప్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు నీరు నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ఊరికి దూరంగా పేడ దిబ్బలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సీజన్ వ్యాధులపై అవగాహన ఉండటం వలన దోమల బారి నుండి రక్షించుకొని డెంగ్యూ, మలేరియా వ్యాధులనుండి కాపాడుకోవచ్చని అన్నారు గ్రామాల్లో అనారోగ్య సమస్యలు వస్తే ప్రథమ చికిత్స నిమిత్తం హనుమంతునిపాడు ప్రజా వైద్యశాలకు విచ్చేసి వైద్యం సేవించుకోవాలని అందుకోసం ఆశ వర్కర్ల సహకారం ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రామంజనేయులు, ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి నాగమణి, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో శాస్త్రోక్తంగా హనుమద్ యాగం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామ భక్తి సామ్రాజ్య అధినేత సీతా శోక వినాశకుడు దుష్ట రాక్షసాంతకుడు, అభయ ప్రదాయకుడు, శ్రీగిరి క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. కార్యక్రమాలలోభాగంగా గురువారం ఒంగోలు లోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అర్చకులు వేదపండితులు హనుమత్ యాగం, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షిం చారు, భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. నేడు సుందర కాండ పారాయణ, అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు మునుకుట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి చే అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో సుందరకాండ పారాయణ జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

భట్టిప్రోలు(మేజర్ న్యూస్): భట్టిప్రోలు మండలం గోరిగపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరిపాలెం గ్రామానికి చెందిన గద్దె విజయకుమార్(22) రోడ్డు ప్రమాదం జరిగినట్లు మాట్లాడుతూ భట్టిప్రోలు ఎస్సై ఎం. శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోకో కోల వ్యాన్ ను నడుపుతూ రేపల్లెలో సరుకును దిగుమతి చేసి ద్విచక్ర వాహనంపై దాసరిపాలెం వస్తున్న సందర్భంగా పేటేరు ఓలేరు ఎన్ హెచ్ 216 పై గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టినట్లు ఆయన క్షతగాత్రున్ని 108 ద్వారా రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్న సందర్భంలో మృతి చెందినట్లు ఆయన తెలిపారు.



## పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి: శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని నూతనంగా ఏర్పడిన మండల కమిటీ తో వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో గురువారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ వివిధ పదవుల్లో ఉన్న నాయకులు గ్రామాలలోని అందర్నీ కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## వేమూరు మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటసుబ్బయ్య, రవిప్రసాద్




భట్టిప్రోలు(వేమూరు) మేజర్ న్యూస్: వేమూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు గురువారం ప్రకటించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా గాజుల వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల రవి ప్రసాద్, ఉపాధ్యక్షురాలుగా పోకూరి మేరీ వర్ధిని, కార్యదర్శులుగా భోగి అంకమ్మరావు, గోపాల సుబ్బారావు, పెదన కమలాకర్ రావు,మండల రైతు విభాగం అధ్యక్షునిగా దండే శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షునిగా నల్లూరి బుజ్జిబాబు, తెలుగు యువత అధ్యక్షునిగా ఈపూరి రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నందూరి సతీష్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షునిగా మాణికల సుధాకర్, నియమితులయ్యారు, నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే ఆనందబాబు అభినందించారు.

## పొలిమేర అభయాంజనేయ స్వామిని సందర్శించిన త్రిదండి అహోబల జీయర్ స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రి చెట్ల కాలనీలో వెలసియున్న మహిమానితమైన శ్రీ పోలిమేర అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని గురువారం సందర్శించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశ సమీర్, అర్చకులు రాము శర్మ శ్రీశ్రీ త్రిదండి అహోబల జీయర్ స్వామికి వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పొలిమేర అభయాంజనేయ స్వామి పూజా క్రతువులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని త్రిదండి అహోబల జీయర్ స్వామి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా త్రిదండి అహోబల జీయర్ స్వామి మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి పాటుపడుతున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తూ వారిని దుశ్శాలువాలతో సన్మానం చేశారు.

## మండలంలో వైభవంగా పీర్ల పండగ ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల, నందనవనం, హనుమంతునిపాడు, రామాయపల్లి, సీతారాంపురం, హాజీపురం, వీర రామాపురం, మహ్మదాపురం తదితర గ్రామాల్లో మొహరం పీర్ల పండగ సందర్భంగా గురువారం పీర్ల పండగ (మొహరం) చిన్న సరిగెత్తి పండగ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పేర్ల సాయుడు వద్ద గుండం ఏర్పాటు చేసి స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు తీసుకువెళ్లి భక్తులు మక్కులు తీర్చుకున్నారు. కుల మత ప్రాంత భేదం లేకుండా పీర్ల పండుగను కనుల పండుగగా నిర్వహిస్తారు. పీర్ల ఊరేగింపుకు ఇంటింటికి వెళ్లి ఊరేగింపు నిర్వహిస్తూ మేళాలు తప్పెట్లతో స్వామివారికి స్వాగతం పలుకుతారు. బాణ సంచా కాల్చి తిరునాళ్లను నిర్వహిస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి రాత్రి జాగర కార్యక్రమం నిర్వహిస్తారు. పీర్ల పండగ స్వామివారి ముఖ్యంగా సంతానం లేని వారికి సంతాన భాగ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు స్వామివారిని మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తారు.

# ప్రజారంజక పాలనే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు(వేమూరు) మేజర్ న్యూస్: ప్రజలకు ఆమోదయోగ్యమైన సుపరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు తెలియజేశారు,సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం నియోజకవర్గ కేంద్రం వేమూరులో ఎమ్మెల్యే నక్క ఆనం దబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేశారు,వారి నుంచి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల అరాచక పాలన అధిగమించి రాష్ట్రంలో సుపరిపాలన అందించే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు, ప్రజల నుంచి ప్రభుత్వంపై మంచి స్పందన వస్తుందని వివరించారు. పెన్షన్ల పెంపు దగ్గర నుంచి తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ, అదేవిధంగా వచ్చే నెలలో ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు, ఆయనతో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు దండే వెంకట సుబ్బా రావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు, మన్నే పసి, వేల్పుల రవి ప్రసాద్, షేక్ హనీఫ్, కొండ్రు బుల్లయ్య, దోప్పలపూడి సుధాకర్, కుచ్చలపాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య, పెరవలపాలెం మాజీ సర్పంచ్ పుసులూరు సాంబ శివరావు, కంచి సీతారామయ్య, వేమూరు శేషు బాబు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీదేవి కోరారు. పూరిమెట్ల, ఈదర గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామపంచాయతీల నందు పారిశుద్ధ్యం కార్యక్రమాలను తప్పనిసరిగా విధిగా నిర్వహించాలని తెలియపరిచారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్దకు పంపించాలని డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ప్రతిరోజు అన్ని గ్రామపంచాయతీలలో విధిగా నిర్వహించాలని తెలియపరచారన్నారు. ఐవిఆర్ఎస్ గ్రామపంచాయతీలుగా ఎన్నిక కాబడిన పూరి మెట్ల, ఈదర గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా గవర్నమెంట్ వారి నుండి ప్రజలకు ఫోన్ ద్వారా వివరాలను కనుకుంటున్నారని ఎటువంటి నెగటివ్ సమాధానాలు రాకుండా పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా చెత్తకుప్పలు ఉండరాదని అలాంటి చెత్తకుప్పలు ఉన్నట్లయితే వాటిని వెంటనే చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్దకు తరలిస్తామని తెలియజేసి ఉన్నారు. ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ డబ్బాలను వేరువేరుగా డబ్బాలలో వేసి సెగ్రిగేషన్ చేయాలని తెలియపరచి ఉన్నారు. పంచాయి తీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శుల వారితో మాట్లాడి ఉన్నారు. కార్యక్రమంలో పూరిమెట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈదర గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీడియా సంస్థలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం

**ఇద్దరికి 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం**

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని అరాఫత్ నగర్‌కు చెందిన ఓ మహిళ మీడియా సంస్థలపై అందులో పని చేస్తున్న రిపోర్టర్లపై దుష్ప్రచారం చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తూ సోషల్ మీడియాలో దూషిస్తున్న షేక్ సమీరా అలియాస్ రిజ్వానతో పాటు గుంటూరు జిల్లా చేబ్రోలు చెందిన సూర్య దుర్గాప్రసాద్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పోలీసులు గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టగా విచారించిన జడ్జి నిందితులిద్దరికీ 14 రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పును ఇచ్చారు. పేరు మార్చుకొని వివిధ ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్రమని చెప్పుకుంటూ తిరుగుతున్న సమీరా అలియాస్ రిజ్వాన స్వస్థలం కొమరోలు మండలమని పోలీసులు విచారణలో గుర్తించారు. సూర్య దుర్గాప్రసాద్ అనే వ్యక్తి చేబ్రోలు మండలంలో దొంగ బంగారం విక్రయించి అక్కడ స్థానికులను రూ.30 లక్షలకు పైగా టోకరా వేశాడు. ఫర్ ఆర్ఐ నెం.203/2022 ఈ నేరంలో అతని తమ్ముడు. తండ్రి కూడా పాలుపంచుకున్నారని అక్కడి పోలీసులు అప్పట్లో వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. చేసిన నేరం బయటపడుతుందని తాను అనాధనాన్ని చెప్పుకుంటూ మభ్యపెడుతూ తిరుగుతున్నాడు. సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మరియు మీడియా సంస్థలను దూషించేందుకు సూర్య దుర్గాప్రసాద్ కూడా నిందితురాలికి సహకరించాడని పోలీసులు తెలిపారు.



## కలసికట్టుగా పని చేయాలి

**- మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు**

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీని బలోపేతం చేయాలని నూతన మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమం పై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనగాని సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విజయంతో రాక్షస పాలనకు రాష్ట్ర ప్రజలు చమర గీతం పాడారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరి పరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తొలి సంవత్సరంలో పార్టీ అందించిన పథకాలను ప్రజలకు తెలియజేయాలి. కావున ప్రతి ఒక్కరూ పై టిడిపి వ్యాప్ లో రోజుకు 40 కుటుంబాలను నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కె మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షు లు మల్లాది రామకృష్ణ, మండల తాతాజీ, పి శ్రీనివాస్ రెడ్డి, కట్ల బాబు, టిడిపి నాయకులు వి శ్రీనివాసరావు, కొనకాల రవి కిరణ్ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధనలను అనుసరించి పరిష్కరించాలి




సూర్య ప్రతినిధి బాపట్ల: పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం సి జి ఓ చిన్నారావు అమరావతి నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 3,046 మంది అర్జీదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ గాకుండా దివ్యాంగులు, ఎస్టీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు ఇబ్బందులు పడకుండా ప్రతివారం ఉచితంగా వారికి కడుపునిండా భోజనం పెడుతున్నామన్నారు. ప్రతిరోజు అర్జీలు స్వీకరించడానికి కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పి జి ఆర్ ఎస్ సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయిలోని అధికారుల లోపాలు సవరించుకోవాలని ఆదేశించారు. అధికారులు మీ పద్ధతి మార్చుకొని పనిచేయాలన్నారు. అధికారులు చురుగ్గా పనిచేస్తే గ్రామాలు, మండలాల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మీ చేతకానితనం, పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివద్దన్నారు. మండల, క్షేత్ర స్థాయి అధికారుల పని తీరు సరిగాలేదని సీఎంఓ సి జి ఓ చిన్నారావు అన్నారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మాట్లాడండి, సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలని ఆయన ఆదేశించారు. మార్టూరు మండలంలో 431 అర్జీలు రాగా, 86 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేశామన్నారు. ఆ మండలంలో 56% సరిగా స్పందించడం లేదని అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ వనరులపై దృష్టి మరియు స్వర్ణాంధ్ర విజన్ 2047 ఉద్దేశం పేదరికం లేని సమాజం మరియు ఆర్థిక అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా విజన్-2047 కొనసాగుతుందని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గురువారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో చీరాల నియోజకవర్గ విజన్ ప్లాన్ పై అన్నీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్షంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో ప్రతి అధికారి భాగస్వామ్యం కావాలని చెప్పారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుటలో ప్రతి అధికారి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రసీద్, తహసీల్దార్ గోపిక్రిష్ణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బండ్లమూడి పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి

చీమకుర్తి, మేజరన్యూస్: మండల పరిధిలోని బండ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డెంగ్యూ మాసోత్సవం ను పురస్కరించుకుని జిల్లా మలేరియా అధికారి మధు సందర్శించారు. డెంగ్యూ, మలేరియా వెక్టర్ బోరన్ వ్యాధుల గురించి డాక్టర్. హరిణిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్ ను సందర్శించారు. బండ్లమూడి ఎస్సీ కాలనీలో డెంగ్యూ, మలేరియా పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మధు, పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర ప్రసాదు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ వెంకట్రావు, ఆషాలు, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి: ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి టు కంభం రోడ్డులో గురువారం ఈ-చలానా హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలియజేశారు. డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారిన పడిన సంఘటనను గుర్తుచేశారు. అనంతరం ఈ- చలానా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## షేక్ బషీర్‌ను అభినందించిన మండల విద్యాశాఖాధికారి



పెద్ద దోర్నాల మేజర్ న్యూస్: దోర్నాలలోని స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ట్రిపుల్ ఐటి నూజివీడులో సీట్ సాధించిన దోర్నాల మండలానికి చెందిన షేక్ బషీర్‌ను మండల విద్యా శాఖ అధికారి బి మస్తాన్ నాయక్‌లి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 ఎం.కొండల రావు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



పెద్దదోర్నాల మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల్లో వెచ్చ వెంకటసుబ్బయ్య రెండవ బజార్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం మండల కన్వీనర్. ఏరువ మల్లికార్జునరెడ్డి. మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ఒక్కొక్కటిగా అమలు చేస్తాం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనకు తొలి అడుగు అనే డోర్ టు డోర్ కార్యక్రమాన్ని జులై 2వ రెండో రోజు కూడా చేపట్టారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో గురువారం దోర్నాల గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు అనే కార్యక్రమంతో ఇం టింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతుందని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తు న్న పథకాలను మహిళలకు, వృద్ధులకు, ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాల నలోనే నియోజకవర్గానికి రూ. కోట్ల రూపాయల నిధులతో త్రాగు నీరు సిసి రోడ్లు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నా రు. తెలుగుదేశం టి.ఎన్. టి. యు. సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. ఇంటింటికి వెళ్లి గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజ లకు వివరిస్తూనే కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టంగా వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల హామీలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందని తెలిపారు. ముఖ్యంగా తల్లికి వందనం కార్యక్ర మంతో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో మాట ఇచ్చి న విధంగా ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న పిల్లలుం టే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లి ఖాతా లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మాట ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పిన మాట తూచా తప్పకుండా తల్లికి వందనం కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్క తల్లి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ఒకే ఇంట్లో ముగ్గురు పిల్లలుంటే ముగ్గురికి తల్లికి వందనం పడడం జరిగిందని ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఏవైనా సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పతి వెచ్చ.హరి గోపాల్. మైనార్టీ నాయకులు ఎస్కే మాబు. ఈదర మల్లయ్య. కొప్పుల. సుబ్బారెడ్డి. దేవయ్య. మైనార్టీ నాయకులు.ఎస్.కె. మంజూర్. డీకే రఫీ. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు సక్రమంగా కొనుగోలు చేయాలంటూ రైతుల ఆందోళన

### పొగాకు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ సింగారావు



పంగులూరు, మేజర్ న్యూస్: రైతుల దగ్గర ఉన్న నల్లబర్లి పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని, మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో నిబంధనల పేరుతో పొగాకు చెక్కులను వెనక్కి పంపటం మానుకోవాలని, రైతులు తెచ్చిన పొగాకు చెక్కులు మొత్తం ఆలస్యం చేయకుండా కొనాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్‌బాబు అన్నారు. పంగులూరులోని మార్కెట్‌యార్డులో ఏర్పాటుచేసిన నల్లబర్లి కొనుగోలు కేంద్రాన్ని గురువారం రైతు సంఘం కౌలు రైతు సంఘం నాయకులు సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్రాసెసింగ్, కొనుగోల్లను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి కొంత శాంపిల్ పొగాకు తీసుకువచ్చి తహసిల్దార్ సింగారావు కు చూపించి అనేకమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రామారావు, వినోద్ బాబు మాట్లాడుతూ, రైతులు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పొగాకు చెక్కులు కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే, ఇక్కడ నిబంధనల పేరుతో చెక్కులను వెనక్కి పంపుతున్నారని, మంచి గ్రేడ్ ఉన్న పొగాకు కూడా తక్కువ ధరలు వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గర ఉన్న పొగాకు చివరి ఆకు కూడా కొంటామని చెబుతున్న, కొనుగోలు నిబంధనలు మాత్రం రైతుకు మేలు చేసేవిగా లేవని అన్నారు. రైతులు నాలుగు నెలలుగా తమ పొగాకు కొనుగోలు కోసం ఎదురుచూసి, ఇప్పుడు అవకాశం వచ్చిందని ఎంతో ఆశతో తీసుకొస్తే, 50% పైగా చెక్కులను ఏదో ఒక సాకు చూపి వెనక్కి పంపిస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. రైతుల ఇబ్బందులు తెలుసుకున్న తహసిల్దార్ సింగారావు వెంటనే స్పందించి మార్కెట్ యార్డ్‌లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. పొగాకు కొనుగోలను, అక్కడ ఉన్న పొగాకు చెక్కులను పరిశీలించారు. పొగాకును వ్యాపార పరంగా చూడకుండా రైతులకు మేలు జరిగే విధంగా కొనుగోలు చేయాలన్నారు. గత నాలుగు రోజుల్లో 457 బెడ్ల పొగాకు 390.35 క్వింటాళ్లు పొగాకు కొనుగోలు చేశామని సొసైటీ సీఈవో రావూరి లక్ష్మి తాసిల్దార్ సింగారావుకు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా గ్రేడ్ ప్రకారం పొగాకు కొనుగోలు జరపాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింగారావు, వీఆర్వో రైతులు గుడిపాటి మల్లారెడ్డి, తానికొండ సుధాకర్, తలపనేని స్వామి, ఈమని సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు ట్రైలర్ అదుర్స్

### రవిప్రియ మాల్‌లో జనసైనికులు సంబరాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ విడుదల సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్ మెంట్ ఏజెన్సీ ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ఆధ్వర్యంలో అభిమానులం అందరూ కలిసి ట్రైలర్ రిలీజ్‌ను పండగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానల సమక్షంలో రవిశంకర్ కేక్‌కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, మనోజ్ రాయల్, జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొదిలి ఎక్సైజ్ ఎస్సై సైమన్ సస్పెండ్




**సిఐపై అనుచిత వ్యాఖ్యలపై విచారణాంతరం సస్పెండ్ చేస్తూ గుంటూరు డిసి ఉత్తర్వులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొదిలి ఎక్సైజ్ సీఐ తాళ్లూరి అరుణకుమారి పట్ల అదే శాఖలో పనిచేస్తున్న ఎస్.ఐ. సైమన్ కుల దూషణ చేయడమే కాకుండా అవమానకరమైన మాటలు మాట్లాడి భయపెట్టేందుకు పాల్పడిన ఎక్సైజ్ ఎస్సై సైమన్‌ను గుంటూరు డిప్యూటీ కమిషనర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సీఐ పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఎస్సై సైమన్‌ను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శాఖపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఈసీఎస్ ఆయేషా బేగంకు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేందర్‌లు సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు. ఈ సమాచారాన్ని ఈసీ గుంటూరు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఇరువురు అధికారులను నియమించి సైమన్‌పై పూర్తిస్థాయి విచారణ చేసి, బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులకు రక్షణ కల్పించాలని, కోరిన ఎం.ఎస్.పి.ఎస్, దళిత హక్కుల పోరాట సంఘాల వినతిపై తక్షణమే స్పందించి ఎక్సైజ్ అధికారులు సైమన్‌ను సస్పెండ్ చేయడం పట్ల ఆశాఖ అధికారులకు కొమ్ము సుజన్ మాదిగ అభినందనలు తెలియజేశారు.

**సైమన్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి - సుజన్, నీలం**

దళిత మహిళ సిఐ పట్ల అసభ్య ప్రవర్తన కుల దూషణకు పాల్పడిన సైమన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేందర్ =లు సంయుక్తంగా డిమాండ్ చేశారు. దళిత గిరిజనుల అధికారుల పట్ల తప్పు చేసిన వారి పట్ల తక్షణమే స్పందించటం తో పాటుగా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తే మరొకసారి ఇటువంటి తప్పులు జరగకుండా ఉంటాయని వారి పేర్కొన్నారు. లేకుంటే ఆందోళన బాట పడతామని వారు తెలియజేశారు.

## రుద్రవరంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్రవరం గ్రామంలోని అంబేద్కర్ నగర్ నందు గురువారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు ఇంటి ఇంటికి టిడిపి కార్యక్రమాన్ని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ప్రారంభించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే విజయకుమార్ పూల మాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూకట్ల శరత్ బాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇంటింటికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. పెన్షన్, గ్యాస్ సబ్సిడీ, అమ్మకు వందనం రైతుల సంక్షేమ పథకాలు అందాయా అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ లబ్దదారులను అడిగి తెలుసుకుంటున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారుగా అధికారంలో వచ్చిన తర్వాత అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆగస్టు 15 నుండి కూడా మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం లభిస్తుందని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షే మం, ముందంజలో ఉన్నట్టు ఆయన వెల్లడిం చారు. తదుపరి వాటర్ ట్యాంక్ వద్దగల మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ ఎంపీపీ. కూకట్ల కోటయ్య విగ్రహాలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు, రుద్రవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బి.మల్లికార్జున, మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, మండల టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, రుద్రవరం నీటి సంఘం అధ్యక్షులు కాకర్ల చలపతిరావు, ఉపాధ్యక్షులు యు వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఆళ్ల అవినాష్, సిరిగిరి హరి నాథ్, మన్నం సుబ్బారావు, పాతూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. మొదట ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు రుద్రవరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూకట్ల శరత్ బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు బి.మల్లికార్జున, ఎస్.హరినాథ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.

## క్లాప్ మిత్ర పారిశుధ్య కార్మికులకు రూ.10వేలు వేతనం ఇవ్వాలి

**సిఐటియు జిల్లా నాయకులు తాండవ రంగారావు పిలుపు**

దర్శి, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న క్లాప్ మిత్ర కార్మికులకు 2020 లో ప్రభుత్వం ఇచ్చిన 10 వేలు నెలకు వేతనం జివోని అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. దరిశి సుందరయ్య భవనంలో గురువారం అలూరి ఇస్రాయిల్ అధ్యక్షతన జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్మికులను 2017లో నియమించి మురికి కాల్వలు నీరు తొలగించడం, వీధులు శుభ్రం చేయడం, గృహాల వద్ద నుంచి చెత్తని సేకరించి సంపద కేంద్రాలకు తరలించడం, వీధిలైట్లు పనులు, రోడ్లు పైన చిల్ల కంప తొలగింపు తదితర పనులు కార్మికులు చేస్తున్నారని ప్రజలను రోగాల బారిన పడకుండా గ్రామాలలో సేవలు అందిస్తున్న వారికి నెలకు 6 వేలు వేతనం ఇవ్వడం అన్యాయం అని అన్నారు. అవి కూడా నెల, నెల ఇవ్వకుండా 7 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2020లో అప్పటి వైసిపి ప్రభుత్వం జి.వో యం. ఎస్ నెంబరు 142 విడుదల చేసి నెలకు 10వేల రూపాయలు ఇస్తామని జివో ఇచ్చి అమలు చేయకుండా కార్మికులకు ద్రోహం చేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా వేతనాలు పెంచకుండా, నెల నెలా వేతనాలు అందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు మారినా పాలకుల విధానాలలో ఏమి మార్పు రాలేదని కార్మిక, ఉద్యోగ, రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు చలమయ్య, గుంటు బాలగురవయ్య, అనోక్, ఇస్సాక్, విశ్రాంతమ్మ, అంజమ్మ, లక్ష్మిదేవి తదితర కార్మికులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

## రామకృష్ణాపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేలా ప్రారంభించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య గురువారం రామకృష్ణపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ 'ప్రజల అభిప్రాయం లేని పాలన ఉండకూడదని ప్రజల సమస్యలు విని, పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు' అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు, రేషన్ పంపిణీ, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్నామన్నారు. వయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమనిఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, రామకృష్ణాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులు ఇంచార్జిలు, మహిళ నాయకులు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీకి తీరనిలోటు

**టీడీపీ సీనియర్ నేత పచ్చవ చిన్న పేరయ్య మృతి**

**ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నివాళి**



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మోపాడు గ్రామానికి చెందిన సీనియర్ నేత పచ్చవ చిన్న పేరయ్య (70) గురువారం తుదిశ్వాస విడిచారు. పార్టీ కోసం పరితపించిన ఈ నాయకుడి మృతితో టీడీపీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు.పార్టీ ఆవిర్భావం నాటి నుంచే విధేయత, విశ్వాసం, కార్యకర్తల పట్ల పట్టుదలతో కూడిన సేవ అందించిన పేరయ్య మోపాడులోనే కాకుండా కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడుకు సొంత బంధువు అత్యంత సన్నిహితుడిగా నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.విషయం తెలుసుకున్న కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న పేరయ్య నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పచ్చవ చిన్న పేరయ్య తెలుగుదేశం పార్టీకి అంకితమైన నాయకుడని నేను రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన దశలో నుంచే ఆయన మార్గనిర్దేశం చేశారు. తిరుపతి నాయుడుకు ఆయన అత్యంత నమ్మకస్థుడిగా, విశ్వాసపాత్రుడిగా ఉన్నారు. కార్యకర్తల సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అలాంటి నేతను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు. ఆయన ఆశయాలే మనకు దిక్సూచి కావాలి అని పేర్కొన్నారు.పేరయ్య మృతి పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అభిమానం కోసం కాకుండా ఆలోచన కోసం జీవించిన నాయకుడు నిబద్ధతకు నిలువెత్తు రూపం అంటూ పలువురు కార్యకర్తలు కన్నీటి నివాళులర్పించారు.ఇరిగినేని రవీంద్ర బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్),బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, మోరుబొయిన గిడ్డయ్య యాదవ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.